అవిషేకం

"ఈ నాటేటులంత నీ భూజాలమీద పత్తారా. ఇది వొక వంతెన వి పూరుకుంటుంది. నీ దండలు రెండూ అఖరితీరపు లందుకంకాలం గాతోస్తాయి."

# వంతెన కిందుగా పాపికొండల కూనలు

రచన:
శ్రీ కవికొండల వెంకటరావు

6—8—1900 తేదీని గోదావరినదిమీద వంతెన తెఱవబడింది.

ఆ నాటినుంచీ నాలో నాదం విషాదం!

ఈ వంతెన కట్టి మానవుడు చేసింది అపకారమే కాని ఉపకారం కాదని పిడివాదం. ఏలాంటి అపకారం అని అడిగితే మాత్రం, ఆ విష్కరణంగాని ఆలోచనలో విమగ్నుడనై పోతాను.

కారణం? వంతెన కట్టబడకపూర్వము నాకు యౌవన గౌతమి సుపరిచిత కావడమే! నేను ఆమెను ఒకప్పుడు అతి నగ్నంగా చూడగల్గి వుండడమే!

నదికి వంతెన నగా నాణెమా అని అడుగుతారేమో—కావచ్చు. కాకపోవచ్చు—కాని స్తంభాల మూలంగా నీరు పుల్ల దిరిగి, కలత గొన్నట్లు దృష్టికూడా ఏదో వక్రత గొనక మానదు. ఈ వక్రతే లోకానికి ఆ వంతెన కావించిన అపకారం.

"గౌతమికి ఇలా వంతెన కట్టగలిగారూ అంటే వైతరణికికూడా వంతెన కట్టకారన్నమాటే" అని ఒకపండితుడు చానా దన్నాడు.

వెంటనే "వైతరణిమీదకూడా వంతెన?" అని ప్రశ్న చిహ్నం మానసికంగా వేసికొంటూ బిమ్మరిల్లిపోయాను. ఎవ్వరికీ నచ్చచెప్పలేకుండా వున్నాను.

ఉన్న అంశమేమిటంటే:

మా తల్లిపోయిన సంవత్సరంలోపునే నేను రాజమహేంద్రం వచ్చేశాను, మా మూతక తల్లిగా తింటికి.

ఆమెకంటె అనగా అమ్మదుక కంటె పూరా తనవృతై నమ్మనుసయింప గలిగింది ఇన్నది వొక్కటే: ఆ ప్రవాహం నిరాటంకంగా, తేటలు

చాచుకుంటూ సముద్రునిలోనికి తన కొనగోళ్లను ముంచే వడుపువ, విడుపుగా పోతూవుంటే నే చూచే చూపున కంతుండేది కాదు. ఉత్తరదిస ప్రకృతి మోచే కొండల సోయగం తేల్చుతుంటూ తెమల్చుతుంటూ కూడా తెచ్చుతుంటూ వుండేదా అని అనిపించేది.

నేను రాజమహేంద్రనగరానికి వచ్చిన అచిర కాలంలోనే వంతెన తెఱవబడింది. దానిపై రైలు నడచింది. రాజులు రాణీలు పడికాపులై ఆ రైలునుండి చూచారు.

నేటికీ ఆ వంతెనమీద నడుస్తూవుంటే రైలంత చూడని వాడుండడు.

అయితే ధూమశకటం కూస్సే పో కాస్సే వి గుప్‌గుప్‌మంటూ నడచి మాయమయ్యేది.

వంతెన? ఆలాంటిది కాదు. అహర్నిశాదుల అంటిపెట్టుకు అవి నా భావం అగపరుస్తూవు టుంది ఆమెగమీద. స్తంభాల పునాదులు వ్రే దన్నాయి అన్నా అనవచ్చు. అంత దృఢ గొన్నది తీరానికి తీరానికి ఆ వారధి.

నాటికీ నేటికీ ఆ వంతెన క్రిందనుంచి చాల వఱద ప్రవహించి వుండాలి. అనేకులా వఱద వంతెననూ చూచివుండాలి. వీటియొక్క సం సొంపుల్ని ఉప్పతెఱంపుల్ని కొనియాడివుండా వేనోళ్ల విమర్శించివుండాలి.

క్రమక్రమంగా నేను ఆ పట్నాన్నే నివ స్థానంగా చేసికొన్నాను. నా పుట్టినరోజు పండు లన్నింటినీ అక్కడనే జరుపుకొంటూ ఇర యేండ్లపాడ నయ్యాను.

ఈ యిరువదియేండ్లుగా నాలో చాలా సరసత గొల్పిన జ్ఞానప్రవాహాల నదీప్రవాహ తీసిపోదంటే నమ్మండి. ఒకటికాదు నద నాకు కరతలామలకమైనాయి. ఇది అ

...ట్టి చెబుతూవున్నమాట కాదు. అనుభవమ్మీద ...తూవున్న ముక్క,

కాని ఈ జ్ఞానప్రవాహము ఒకవంతెన క్రింద ...గాని ఒక ఆనకట్టమీదుగాగాని వెడల నడ ...ంది కాదు. ఎన్నడూ మహాసముద్రం చూచింది ... గుడిగుడికుంచంలా మెదడునుండి విడి ...రక్క దే వేళకూ.

......అయితే మంచి యువతి కనిపిం ...ందా అంటే తడబడుతూ వచ్చేది. మణిపిన్ని ఆ ...యువతి ...ర్యం వాలికించిందా అంటేఅంజలి ...వాణ్ణి. ఇంకా అయ్యోవతి నా సతశవి ఆసీవ ...ందా అంటే నన్ను అదృష్టవంతునిగా పరి ...నేవాణ్ణి. ఆ యువతి ఆటలలోకి ...లలోకి పాటలలోకి నన్ను దింపిందా అంటే ... పాటొచ్చేవాడు ఈ లోకంలో మరెవరూ ...న్నమాట.

అటువంటి మహాదివ్యతరుణం ఒకసాయం సంధ్యారాగమప్పుడు తటస్థపడింది. తారీఖు, ఘంట, నిమిషం, నా దైనిక గ్రంథంలో కవిపిం చవు—వ్రాసిపెట్టి వుంచుకోడానికూడా చిక్కని అపురూపపు సోయగం ఆ ముద్దుగుమ్మది. ఆమె సుద్దులతి సూక్ష్మగ్రాహ్యాధీనములు. ఆమె నాలో గావించిన దిద్దుబాటులు హంసపాదులలోనివి.

ఇద్దఱం కలసి, నదికేసి అలా చూస్తూవున్నా ము. హఠాత్తుగా ఆమె అంది—ఆదిపఱుకు నుంచి మా యిరువురి మధ్యనా జరుగుతూవున్న చర్య ననుసరించే—ఆమె తన రెండు బాహా బిస కాండాల్ని సముద్ర దిశగా చాచుతూ అంది "వంతెనకు పూర్వం నీవు అపూర్వంగా గంటూ వచ్చానని చెప్పే యీ నదీమతల్లిని గుఱించిన చొక్కపు జూపు ఇలాంటిదే" అని అడి గింది.





తలవెంద్రుకలను పెంచును

రీటా కుదుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంద్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెంద్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంద్రుకలకు సంబంధించిన సమస్త బాధ ...రీటా అమోఘముగ పనిచేయును. వేనవేలు వాడి గుణమును పొంది ...న్నారు. మీరుకూడ నేటినుండి రీటానే వాడుడు.

రీటా హిందూదేశమంతటా దొరకును. వెల సీసా 1౯ అణాలు.

... అనంత ...

నేనా మె దో ప్రాకారాన్ని మూలమూలమస్పృణ రీతులనుండి కొనగోళ్ళమమ జీగుల్దాకా, కసు గొంటూ—"పరిగ్గా అదే పచ్చు ఈ నదియొక్క అప్పటి విన్నాణం, వివేకమూ"—అన్నాను.

తలిరుబోడి తరుణపీన వక్షోజయుగపుటం చులుకూడా ఆ దిక్కు మొగంబయ్యే తమ ఇలకా టువు పొగసు వెల్రిగక్కాయి.

కాని ఆమెతో ఆయుబు సెత్త లేదు. ఎత్తక ఎత్తో రాజీగా అన్నాను. "ప్రియులారా! వంతెన క్రిందునుంచికూడా కొండలు కనబడగలవు!" అని అంటూ ఆ చూపునే ఆమె కౌగిలికోసం ఆసించాను.

సుందరి వెనుకంజను "వెఱ్ఱివాడా! ఈ నా చేతులు నీ బుజాలమీద పడ్డాయో ఇదీ వొకవంతెన అయి వూరుకుంటుంది. ఎఱుగవో! నీ దండలు రెండూ ఆవలితీరపు రెండుకంబాలుగా దోస్తాయి—ఈ నా కొనగోళ్ళచూపులిలా వుణ్ణియి—" అంది.

ఆ సుగుణవతి ఏవం విధంగా నా పాఠం నాకే వప్పజెప్పింది.

అందు తప్పేముంది? సాచిన చేతులు ఊంపి కొంటూ ఆమె నా మెడమీద ఒకచేయి చెట్టా పట్టాగా వేసింది. వంతెన క్రిందు వెలితిగుండా యిరువురం పాపికొండలకూనల్ని కనుగొంటూ అసుర సంజయొక్క కడగడియ కొసకంటా మసిలాం.

వెనక్కు తిరిగాం! నేనేం చేశానో చీకట్లో?

"ఎందుకు కొనగోళ్ళచూపులు తిరిగిని?" అని అంటూ లెక్కలేనన్ని చక్కిలిగింతలూ పెట్టిపెట్టి ఒక్క కౌగిలింతలో తెల్లార్చింది ఆ చక్కని చుక్క!

వెలుతురులో నేను, నది, వంతెన ప్రత్యక్షం! ఆమె పరోక్షం!

---

అడ్వర్ టైజ్ మెంటుమీద మోజున్న ప్రొడ్యూ సరుతో కొడుకు (ఒక ఇంద్రధనుస్సును చూపించి):

"నాన్నగారూ! అదేం యెడ్వర్ టైజ్ మెంటో చెప్పరూ?"



జంతుసంతానం:

# వింతలూ - విడ్డూరాలూ

## ఎగిరే పాములు

అప్పుడప్పుడు పాతపురాణాలలో మనం వింటూ టాము. ఎగిరేచేపలనుగురించి, ఎగిరే పాము ల్నిగురించీని. కాని నిజంగా జీవితంలో ర మాంసాలతో యెగిరే సర్పజాతి ఒకటి వుంద చెపితే నమ్మడం కష్టం.

ఈ జాతిపాములు బోర్నియోలో ఉన్నాయి వాటికి రెక్కలుండవు; అంచేత పక్షులు విగి నట్టు అవి యెగరలేవన్నమాట సత్యమేకా ఉడతల్లా మాత్రం యెగురుతాయి.

ఒక కొబ్బరిచెట్టుమీదనుంచి ఇంకో కొబ్బ చెట్టు మీ ద కు యె గి రే ఉడ త ల్లా యీ పాములుకూడా ఒక వృక్షాగ్రంమీదనుం దూరానున్న ఇంకో వృక్షాగ్రంమీదకు యెగు తాయి. ఇవి గాలిలో యెగురుతూంటే పాము పరుగెత్తినట్టే ఉంటాయట!

పక్షిలా యెగరగలిగినా, వీటిని మనం చి కల్ని, మైనాలని పెంచినట్లు తమాషాగా పెం లేం. ఎందుచేతనంటే యీ లేంబాములకు విష జాస్తి!

## భూమిని పదిహేడుగంటల్లో చుట్టి రాగల ఈగ

ప్రదోకజాతి ఈగ; అది ఝుంయ్యమని గాలి అటూఇటూ పరుగెత్తుతోంటే దాని వే గంటకి 818 మైళ్ళు. నేటి విమానాలేవీకూ అంత వేగంతో పరుగెత్తలేవు.

ఇప్పటి రాకెట్లు మొదలైనవి కనిపె పూర్వం సాధారణమైన శరాలు, తుపాకిగుం కూడా అంత వేగంతో ప్రయాణం చె లేవు. ఎంచేత అంటే యీ సాధారణ ఆయు వేగం సెకనుకు నాలుగువందలగజాలు లోపే

ఈ యీగలు నిజంగా అదే పని పెట్టు ప్రపంచాన్నంతా చుట్టి రాదలచుకోవు గా నిజంగా అవి సంకల్పిస్తే ప్రపంచాన్ని పదిహే గంటలలో చుట్టి రాగలవు.